అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక
MRR 69 TV




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | మంగళవారం 1 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## సంక్షేమం, అభివృద్ధి
# సమానంగా చేస్తా

**బాపట్ల సభలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు**

**'గతంలో బటన్ నొక్కామని చెప్పారు**

**మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం**

**ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా**





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి బాపట్ల**

కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లాలో పర్యటిం చిన సీఎం.. చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. 'గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్' అని చెప్పుకొచ్చారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. - మిగతా2లో

# స్మార్ట్ రేషన్ కార్డులు



- **ఏపీలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్**
- **మే నెల నుంచి పంపిణీకి ఆదేశాలు**
- **దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభం**
- **వాట్సప్ ద్వారానూ ధాన్యం విక్రయించే అవకాశం**
- **పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని - మిగతా3లో

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాను
# కలిసిన సానా సతీష్

**రాజ్యసభలో తెలుగుదేశం పాత్రపై చర్చ**



**అంకుశం ప్రతినిధి అమరావతి ఏప్రిల్ 1**

కేంద్ర హోం మంత్రి అమిత్ షాను రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు మంగళవారం కలిశారు అమిత్ షాను కలిసిన సతీష్ బాబు ఆంధ్రాలో అభివృద్ధికి సహకారం అందించాలని ఆంధ్రకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు రాజ్యసభలో తెలుగుదేశం పార్టీ రాబోవు రోజుల్లో తీసుకోవలసిన నిర్ణయాలపై నారా చంద్రబాబు నాయుడు సూచించిన విషయాలను అమిత్ షాకు సానా సతీష్ బాబు వివరించారు రాష్ట్రానికి సంబంధించిన అనేక విషయాలు చర్చించారు

# 06న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం

## ఏప్రిల్ 07న శ్రీరామపట్టాభిషేకం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తిరుమల ఏప్రిల్ 1**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 06వ తేదీన శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత హనుమంతుల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అర్చకులు రంగనాయక మండపంలో, వేదమంత్రోచ్ఛరణల నడుమ అభిషేకం చేస్తారు. కాగా సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ జరగనుంది. ఆ తరువాత రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహించనున్నారు. అదేవిధంగా, ఏప్రిల్ 07న శ్రీ రామ పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని, రాత్రి 8 నుండి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక ఆస్థానాన్ని నిర్వహించనున్నారు.

## ఏడేళ్ల బాలిక హత్య కేసులో
# నిందితుడికి మరణ శిక్ష

**పదేళ్ల కిందట జరిగిన కేసులో చోడవరం కోర్టు న్యాయమూర్తి సంచలన తీర్పు**

**మహిళలపై అత్యాచారాలు, హత్యకు పలపడేవారికి ఈ తీర్పు గుణపాఠం**

**డీజీపీ హరీష్ కుమార్ గుప్త**




**(అంకుశం, అనకాపల్లి/ అమరావతి, ఏప్రిల్ 1):**

పదేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏడు సంవత్సరాల బాలిక వేపాడ దివ్యను అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితునికి మరణశిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించిన అనకాపల్లి జిల్లా, చోడవరం అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. వేపాడ మురుగన్, ధనలక్ష్మి దంపతులు బ్రతుకు తెరువు నిమ్మిత్తమై అనకాపల్లి జిల్లా, గొల్లపేట వీధి, దేవరపల్లి గ్రామంలో హోటల్ను నిర్వహించేవారు. వారి ఒక్కగానొక్క కుమార్తె వేపాడ దివ్య, వయస్సు ఏడు సంవత్సరాలు. స్థానిక ఉషోదయ స్కూల్లో యూకేజీ చదువుకుంటుంది. తాము - మిగతా2లో

# స్మార్ట్ రేషన్ కార్డులు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

**24 గంటల్లోపు నగదు జమ..**

ఇవాల్టి నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

**రేషన్ బియ్యం స్మగ్లింగ్..**

5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి



దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

**జగన్ ప్రభుత్వంలో అవినీతి..**

గత జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగావులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**రైతు సహాయక కేంద్రాల ఏర్పాటు...**

రబీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ సప్లై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

**రెండో సిలిండర్ బుక్ చేసుకోండి..**

ఈ నెల ఒకటో తేదీ నుంచి దీపం 2 పథకం కింద రెండో సిలిండర్ బుక్ చేసుకోవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు దీపం 2 పథకం అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్‌తో ఈ కెవైసీ లింక్ చేసుకోవాలని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో వాహనాల కొనుగోళ్లలో కూడా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

# రాధకు అచ్చిరాని రాజకీయాలు

**విజయవాడ :** వంగవీటి రంగా హత్య తర్వాత ఆ కుటుంబంలో ఎవరికీ రాజకీయాలు పెద్దగా కలసి వచ్చినట్లు కన్పించడం లేదు. ఒకసారి రంగా సతీమణి రత్నకుమారి, మరొకసారి కుమారుడు వంగవీటి రాధా ఎమ్మెల్యేగా గెలవడం తప్పించి తర్వాత గెలుపు పిలుపు వినిపించలేదు. ఎన్ని పార్టీలు మారి ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. తల్లీ కొడుకులకు కేవలం చెరొక సారి మాత్రమే ఎమ్మెల్యే అవకాశం లభించింది. దశాబ్దాల కాలం నుంచి రాజకీయ పదవులకు వంగవీటి కుటుంబం దూరంగానే ఉంటుంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వంగవీటి రాధాకు నాడు టిక్కెట్ కూడా దొరకలేదు. 2024 ఎన్నికల్లోనూ ఆయనకు ఎక్కడా టిక్కెట్ కేటాయించలేదు. ఇప్పుడు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీగా పదవి వచ్చేది కూడా కష్టంగా మారింది. కాపు సామాజికవర్గానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న వంగవీటి కుటుంబాన్ని అన్ని పార్టీలూ పక్కన పెడుతున్నాయి. ప్రధానంగా టీడీపీ కూడా ఇప్పుడు పక్కన పెట్టడానికి ఎక్కువ మంది కాపులకు మొన్న అవకాశం కల్పించడమే. ఎమ్మెల్సీలుగా ఐదు పోస్టులు ఖాళీఅయినా, అదీ ఎమ్మెల్యే కోటాలో అయినా ఖచ్చితంగా ఇచ్చిన హామీ మేరకు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని అందరూ ఎక్స్‌పెక్ట్ చేశారు. కానీ జనసేన నుంచి కొణిదల నాగబాబు, బీజేపీ నుంచి సోము వీర్రాజులను ఆ పార్టీ నాయకత్వాలు ఎంపిక చేయడంతో వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేని పరిస్థితి టీడీపీ నాయకత్వానికి ఎదుయింది. మిగిలిన సామాజికవర్గాలకు ఇవ్వాల్సి వచ్చిందివంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. ప్రజారాజ్యం నుంచి తర్వాత 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు. పార్టీ కూడా అధికారంలోకి రాలేకపోయింది. 2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరినా ఫలితం కనిపించలేదు. టీడీపీ ఓటమి పాలవ్వగా, ఆయనకు టిక్కెట్ కూడా దక్కలేదు. 2024



ఎన్నికల్లోనూ వివిధ కారణాలతో ఆయన పోటీకి దూరంగా ఉంచింది టీడీపీ అధినాయకత్వం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయాలని సూచించింది. వంగవీటి రాధా రాష్ట్ర మంతటా పర్యటించారు. అనేక సభల్లో పాల్గొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, మచిలీపట్నం,గుడివాడ ఇలా అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని టీడీపీ అధినాయకత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకూ వంగవీటి రాధాకు పదవి రాకపోవడానికి అనేక కారణాలున్నాయి. వంగవీటి రాధా కంటే ఇప్పుడు కాపు సామాజికవర్గంలో పవన్ కల్యాణ్ పవర్ ఫుల్లుగా ఉన్నారు. ఆయన కాపులందరినీ ఏకతాటిపైకి తేగలిగిన నాయకుడు కావడంతో ఇక రాధాతో పనేంటి? అన్న ధోరణిలో టీడీపీ నాయకత్వం ఉన్నట్లు కనపడుతుంది. మరోవైపు జనసేన ఇచ్చే పదవులు కాపులకే అయినప్పుడు, తాము కూడా అదే సామాజికవర్గానికి ఇచ్చేదానికంటే మరొక క్యాస్ట్ కు ఇచ్చి ఆ ఓట్లను సొంతం చేసుకోవడానికి టీడీపీ నాయకత్వానికి మరొక దారి కనిపించడం లేదు. అందుకే వంగవీటి రాధా కంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ ముఖ్యం కావడం, మిత్రపక్షంగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ ఇస్తారని, ఇక తమ నేతకు ఇచ్చే అవకాశం ఉండకపోవచ్చన్న భావన వంగవీటి రంగా అభిమానుల నుంచి వ్యక్తమవుతుంది.

# ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్

**గుంటూరు :** ఉన్నది కూటమి ప్రభుత్వమే. కానీ హవా మొత్తం వైసీపీదే అక్కడ. ఎందుకలా జరుగుతోంది? కారణాలు ఏమై ఉంటాయి? అటు నుంచి ఇటు ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. కానీ ప్రత్యర్థి పార్టీని కట్టడి చేయడంలో ఎందుకంత ఫెయిల్యూర్.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదికి కాలానికి దగ్గర పడుతోంది. అనేక ప్రాంతాల్లో వీరు పట్టు సాధిస్తోన్న పరిస్థితులు కూడా ఉన్నాయ్. పల్నాడు జిల్లాలో దాదాపు అన్ని సెగ్మెంట్లలోనూ కూటమి పార్టీ లీడర్లు ఇటు పొలిటికల్ గా అటు ప్రభుత్వ పరంగా పట్టు సాధిస్తున్న పరిస్థితులు. అయితే ఈ జిల్లాలోని ముఖ్యమైన నరసరావు పేట, మాచర్ల ప్రాంతాల్లో మాత్రం అలాంటి సీన్ కనిపించడం లేదని అంటున్నారు.పల్నాడు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో.. టీడీపీ లీడర్లు తమదైన స్టైల్లో పార్టీ కేడర్ ని పటిష్టం చేసుకునే యత్నం చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలను సైతం ఇటు వైపునకు ఆకర్షితులను చేయడంలో విజయం సాధిస్తున్నారు. అయితే నరసరావుపేటలో మాత్రం కూటమికి అనుకూల వాతావరణం ఏమంత గొప్పగా కనిపించడం లేదంటున్నారు. గత ఎన్నికల టైంలో టీడీపీ ఇక్కడ గెలిచినా.. ప్రస్తుత పరిస్థితులు మాత్రం వైసీపీకే అనుకూలంగా కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో వైసీపీకంటే కూటమి పార్టీలే పటిష్టంగా ఉంటే.. ఒక్క నరసరావు పేటలోనే ఇలా ఎందుకు జరుగుతోంది? అన్న చర్చ నడుస్తోందిక్కడ. కూటమి పార్టీల అంతర్గత వర్గాల్లోనూ ఈ చర్చ జోరుగానే సాగుతోందట.నరసరావుపేట విషయంలో టీడీపీ అధిష్టానం ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలను పిలిపించి మాట్లాడిందట. అంతే కాదు పార్టీ పటిష్టత వ్యవహారంలో గట్టి చర్యలు చేపట్టాలనే కోరారట. అయితే నానాటికీ కూటమి పార్టీల్లో ఐక్యత తగ్గుముఖం పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో పార్టీలో తమ భవితవ్యం ఏంటో అర్థం కావడం లేదని వాపోతున్నారట స్థానిక తెలుగు తమ్ముళ్లు. ఇందుకు కారణం ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అరవింద్ బాబు తీరేనంటున్నారు. ఈయన ఇతర నేతలను కలుపుకుపోవడంలో పూర్తిగా వెనకడుగు వేస్తున్నారనీ వాపోతున్నారు కార్యకర్తలు. తానేంటో, తన వర్గం నేతలేంటో.. అన్నట్టుగా ఈయన ధోరణి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక టీడీపీ లీడర్లు.పైకేమో మనమంతా ఒక్కటేనంటారట. అదే లోలోన మాత్రం.. సామాజిక వర్గాల వారీగా భారీ ఎత్తున విబేధాలు నడుస్తున్నాయట. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఇక్కడ వ్యవహారం సాగుతోందని చెబుతున్నారు. దీంతో ఏదైనా కార్యక్రమం జరిగితే.. కూటమినేతలు కలసికట్టుగా హాజరైన దాఖాలేలేవు. దీన్నిబట్టీ ఇక్కడ వీరి మధ్య ఎంత ఐక్యత ఉందో ఊహించుకోవచ్చంటున్నారు కార్యకర్తలు.నరసరావుపేట ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయో చెప్పడానికి ఇటీవలి ఎంపీపీ ఎన్నికలే.. ఒక ఉదాహరణగా చెబుతున్నారు విశ్లేషకులు. పార్టీ సంగతి అటుంచి తన వర్గాన్ని కాపాడుకోవడంలో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయవంతం అవుతున్నారీనీ అంటున్నారు. వైసీపీ నిర్వహించిన ఫీజు పోరులో గోపిరెడ్డి స్థానిక విద్యార్థులను మొబిలైజ్ చేయడంలో గొప్పగానే సక్సెస్ సాధించారన్న మాట వినిపిస్తోంది.క్యాంపు రాజకీయాలే కావచ్చు, మరేదైనా కార్యక్రమాలు కావచ్చు.. నిజయోజవర్గంలోని ఇతర వైసీపీ నేతలను ఆకర్షించడంలో కూటమి లీడర్లు సక్సెస్ అవుతున్నారు. కానీ, నరసరావుపేట-ఎంపీపీ ఎలెక్షన్ల వ్యవహారం చూస్తే అక్కడెలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చంటున్నారు. ఎమ్మెల్యే ఎంత చొరవ చూపినా ఆయనకు సహకరించడానికి ఇక్కడ కూటమి లీడర్లు.. సిద్ధంగా లేనట్టు సమాచారం. పార్టీ ఒకటే కానీ, వర్గాలు మాత్రం రెండు మూడుగా ఉన్నట్టు తెలుస్తోంది. దానికి తోడు కూటమిలో వివిధ పక్షాలు ఒకే వేదికపై రావడానికి ఇష్టత చూపక పోవడంతో.. వైసీపీ తన హవా కంటిన్యూ చేస్తోందట.ఇక మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ఫలితాల వరకూ పటిష్టంగానే కనిపించారు. కానీ, రిజల్ట్స్ తర్వాత ఆయన పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదని సమాచారం. ఇందుకుగల కారణాలేంటని ఎవరికి వారు విశ్లేషించుకుంటున్నారట.రాజకీయంగా, ప్రభుత్వ పరంగా ఇతర ప్రాంతాల్లో కూటమి పటిష్టత ఎలాగున్నా మాచర్లలో మాత్రం తీవ్ర నిరాశాజనకంగా ఉన్నట్టు తెలుస్తోంది. సొంత పార్టీ కార్యకర్తలే తీవ్ర నిరాశా నిస్పృహలు కనబరుస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి మెజార్టీ తీసుకురావడంలో.. మార్చర్ల నియోజకవర్గం మంచిగానే సక్సెస్ సాధించింది. కానీ, స్థానిక రాజకీయ స్థితిగతుల్లో పట్టు సాధించడంలో మాత్రం ఇంకా వెనకంజలోనే ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితులను ఎలా కంట్రోల్ చేస్తారు? ప్రత్యర్థి వర్గానికి చెందిన నేతలను ఎలా కట్టడి చేస్తారు? అన్నదిక్కడ ప్రశ్నార్థకంగానే ఉందట. అసలే కూటమి అంటే ఏక పార్టీ కాక పోవడం. టీడీపీలోనూ రకరకాల వర్గాలుగా తయారు కావడంతో.. సమస్య జటిలంగానే ఉన్నట్టు అంచనా

## ఏడేళ్ల బాలిక హత్య కేసులో నిందితుడికి మరణ శిక్ష

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్న హోటల్లో పనిచేయడానికి ధనలక్ష్మికి వరుసకు సోదరుడయ్యే ప్రకాశం జిల్లా. చీమకుర్తికి చెందిన గుణశేఖర్ సుబ్బాచారి ఏ తంబిని (వయస్సు 23 సంవత్సరాలను) పనికి కుదుర్చుకున్నారు. సుబ్బాచారి పనిలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, విధులను సక్రమంగా నిర్వర్తించకుండా ఇష్టారీతిన వ్యవహరించడంతో ఆయన ప్రవర్తనతో విసిగి వేసారిన ధనలక్ష్మి, మురుగన్ దంపతులు సుబ్బాచారిని పనిలో నుండి తొలగించారు. దీంతో అవమానంగా భావించిన సుబ్బాచారి కక్ష్య కట్టి వారి కుటుంబం మీద ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశంతో అవకాశం కోసం ఎదురుచూ సాడు. 2015 డిసెంబర్ 23వ తేదీన స్కూల్కు వెళ్లి వచ్చిన వేపాడ దివ్య సాయంత్రం నుండి కనపడకుండా పోయిందని తల్లిదండ్రులు వేపాడ ధనలక్ష్మి, భర్త మురుగన్ సహాయంతో దేవరపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి ఎవరిమీదన్నా అనుమానం ఉందా అని మురుగన్ దంపతులను అడగ్గా దివ్య మేనమామ అయిన సుబ్బాచారి చంద్రశేఖర్పై వారు అనుమానం వ్యక్తం చేసారు. 2015 డిసెంబర్ 24వ తేదీన ఉదయం 6 గంటలకు బిల్లాల మెట్ట వద్ద ఓ బాలిక మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. బాలిక మృతదేహంపై కత్తితో కోయబడిన గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు. చనిపోయిన బాలికను దివ్యగా గుర్తించి. సుబ్బాచారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా దివ్యను తానే హత్య చేసినట్లు నేరాన్ని ఒప్పుకొన్నాడు. 23వ తారీఖున దివ్య చదువుకుంటున్న ఉషోదయ స్కూల్ దగ్గరికి వెళ్లి, దివ్య చేతిలో 20 రూపాయలు పెట్టి గారెలు కొనుక్కోమని, అక్కడనుండి చిన్నారి దివ్యను రైవాడ జలాశయం సమీపంలోని బిల్లలమెట్ట కొండ వద్దకు తీసుకువెళ్లి పగలకొట్టిన బీరు సీసాతో పీక కోసి హత్య చేసినట్లు నిందితుడు సుబ్బాచారి పోలీసుల వద్ద నేరం ఒప్పుకున్నాడు. నిందితుడు సుబ్బాచారిపై గతంలో ఒంగోలులో వాహన దొంగతనం కేసు నమోదు అయి ఉంది. ఈ కేసును విచారణ జరిపిన చోడవరం, 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ కే. రత్నకుమార్ బాలిక హత్యకు కారణమైన నిందితునికి %ఖ/సావష 302 ఘ్రాజ% ప్రకారం దోషిగా నిర్ధారిస్తూ మరణశిక్ష, రూ.10,000 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. కేసును చేధించి, న్యాయస్థానం ముందు పటిష్టమైన సాక్షాధారాలు ఉంచి నిందితునికి ఉరి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా అభినందించారు. ఈ సందర్భంగా మహిళలపై నేరాలకు సంబంధించి గడచిన 8 నెలల్లో 97 నేరాలకు శిక్షలు పడ్డాయని అందులో 04 నేరాలకు 25 సంవత్సరాల జైలు శిక్ష 22 నేరాలకు జీవిత ఖైదు, 17 నేరాలకు 20 సంవత్సరాల జైలు శిక్ష 4 నేరాలకు 10 సంవత్సరాల జైలు శిక్ష 50 నేరాలకు 07 సంవత్సరాల జైలుశిక్షలు పడ్డాయని డీజీపీ వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై హత్య, అత్యాచారాలకు పాల్పడేవారి పట్ల పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని డీజీపీ హెచ్చరించారు.

## సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తా

-మొదటిపేజీ తరువాయి

విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.

అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## పవన్ కామెంట్స్‌తో కాపులు రగిలిపోతున్నారటగా

**ఏలూరు :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై కాపు సామాజికవర్గం ఆగ్రహంగా ఉన్నట్లు కనపడుతుంది. తరచూ ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తననే కాకుండా కాపు సమాజికవర్గాన్ని కించపర్చే విధంగా ఉన్నాయన్న ఆవేదన వారిలో కనపడుతుంది. నిన్న అమరావతిలో జరిగన పీ4 పథకం ప్రారంభం కార్యక్రమంలో కూడా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ట్యాగ్ చేస్తూ కొందరు సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతున్నారు. మన వద్ద సత్తా లేనప్పుడు.. సత్తా, ప్రతిభ, బలం , సమర్థత, తెలివితేటలు ఉండే నాయకుడికి మద్దతివ్వాలని తాను అనుకున్నట్లు ఆయన చంద్రబాబును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఆయనకు మద్దతు ఇస్తే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని చేసిన వ్యాఖ్యలు తమకు ఇబ్బందికరంగా మారాయంటున్నారు... ఆంధ్రప్రదేశ్ లో అధిక శాతం కాపు సామాజికవర్గ ఓటర్లున్నారు. కొన్ని జిల్లాల్లో వారే శాసిస్తారు. కాపులు ముఖ్యమంత్రి కావాలని గత కొంతకాలంగా కోరుకుంటున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కావడం లేదు. టీడీపీ అధికారంలోకి వస్తే కమ్మ, వైసీపీ అధికారంలోకి వస్తే రెడ్డి సామాజికవర్గం తప్ప కాపులుకు అవకాశం ఉండదు. అలాంటి సమయంలో జనసేన పార్టీని తమ సొంత పార్టీగా భావించామని, అధికారం దిశగా అడుగులు వేయాలి తప్పించి, ఒకరి చేయి కింద నీళ్లు తాగడమేంటని కొందరు నేరుగా సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. సత్తా లేదని ఒప్పుకోవడమంటే రాజకీయంగా విఫలమయినట్లేగా? అని మరికొందరు నేరుగానే నిలదీస్తున్నారు 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు కూడా కాపు సామాజివర్గం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. అయితే అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కావడంతో పెద్దగా ప్రజారాజ్యానికి జనం నుంచి ఆమోదం లభించలేదు. చిరంజీవి చరిష్మా కూడా నాడు సరిపోకపోవడంతో కేవలం పద్దెనిమిది సీట్లకే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో తర్వాత ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్ లో చిరంజీవి విలీనం చేయడాన్ని కూడా కొందరు తప్పుపట్టారు. ఇప్పుడు తమ్ముడు కూడా తెలుగుదేశంతో జత కలసి తన పార్టీని తానే కించపర్చుకునే విధంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సత్తా లేదని చెప్పడం అంటే ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు, అభిమానులను కించపర్చడమే కదా? అని వారు అంటున్నారు. పవన్ కల్యాణ్ కేవలం చంద్రబాబును పొగడ్తలకే పరిమితమయినట్లు కనిపిస్తుందని, కనీసం హామీలు అమలు చేయాలని నిలదీసే శక్తిని కూడా కోల్పోయిన పవన్ కల్యాణ్ తన బలహీనతను ఇలా బయటపెట్టుకుంటున్నారన్న విమర్శలు నెట్టింట జోరుగా వినిపిస్తున్నాయి. మిత్రపక్షంగా ఒకసారి ప్రశంసలు కురిపించడం వేరు. కానీ వీలు చిక్కినప్పుడల్లా పొగడ్తలతో ముంచెత్తడమంటే పార్టీ క్యాడర్ ను నిరాశలోకి నెట్టడమేనని, అలాగే వెన్నుదన్నుగా నిలిచిన కాపు సామాజికవర్గాన్ని కూడా కించపర్చినట్లేనన్న అభిప్రాయం సోషల్ మీడియాలో వ్యక్తమవుతుంది. సత్తా లేకపోతే.. ఎందుకు పార్టీ పెట్టాలి? ఎందుకు పోటీ చేయాలి? అని కొందరు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు.

# మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ (సీఐటీయూ) ధర్మవరంలో నిరసన ర్యాలీ

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 1:** ధర్మవరం సిఐటియు ఆఫీస్ నుంచి కళాజ్యోతి కాలేజ్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ ,కో కన్వీనర్ టి అయుబ్ ఖాన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రెగ్యులర్ చేస్తామని., సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేస్తామని హామీ లు ఇవ్వడం జరిగింది, కానీ అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వాత కార్మికులను నట్టేట ముంచే విధంగా ఆప్కాస్ పద్ధతిని రద్దుచేసి కాంట్రాక్ట్ పద్ధతిని మరల అమలు చేయాలని ప్రతిపాదనలు కూటమి ప్రభుత్వం రూపొందిస్తున్నదని , గతంలో వైయస్సార్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిని రద్దుచేసి అప్కాస్ విధానాన్ని అమలు చేసి కార్మికులకు వేతనాలు పెంచి కార్మికులను రెగ్యులర్ చేయకపోయినా కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రతి నెల వేతనాలు వచ్చే విధంగా ఆప్కాస్ పద్ధతిని తీసుకొని వచ్చి కార్మికులను ఆదుకున్నరని,

కానీ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దు చేయాలని ఆలోచిస్తున్నారని ఇటువంటి దుర్మార్గమైన ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని, గతంలో చంద్రబాబు ప్రభుత్వం కార్మికులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టినందుకు అధికారాన్ని కోల్పోయి తిరిగి అధికారంలోకి రావడానికి కార్మికులకు అనేక రకమైన మోసపూరితమైన హామీలు ఇచ్చి ఆ హామీలను అమలు చేయకుండా కార్మికులను మరింత ఇబ్బందులు గురి చేసె పద్ధతులు అమలు చేయాలనుకోవడం కార్మికులకు మోసం చేయడమేనని అన్నారు,




ఈరోజు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర అని, పాలకులు చెపుతున్నారంటే అది కేవలం మున్సిపల్ కార్మికులు చేస్తున్న పారిశుద్ధ్య, పరిశుభ్రత కారణంగానే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర అనిచెప్పుకోవడానికి గాని. చంకలు గుద్దుకోవడానికి గాని అవకాశం ఉంటుందని, అటువంటిది కార్మికులకు నష్టం కలిగించే విధానాలు తీసుకొని వస్తే రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులను కలుపుకొని అనేక రకమైన పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఇప్పటికైనా కార్మికులకు నష్టం కలిగించే పద్ధతులు మానుకోవాలని,చేతనైతే మంచి చేయాలే తప్ప కార్మికులకు నష్టం కలిగించరాదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగినది,,, ఈ కార్యక్రమంలో ఎస్ హైదర్ వలీ సిఐటియు నాయకులు, మున్సిపల్ పారిశుద్ధ కార్మిక పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం బాబు, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబులేసు, మరియు కమిటీ సభ్యులు, కార్మికులు ,ఇంజనీరింగ్ కార్మిక జిల్లా అధ్యక్షులు బొగ్గు నాగరాజు ,పట్టణ కమిటీ అనిల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు...

# సాగుభూమిని సారవంతం చేస్తాయి

**ఫారం పాండ్స్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ పిలుపు**





**అంకుశం ప్రతినిధి పెనుగొండ, ఏప్రిల్ 1 :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేస్తున్న పారంపాండ్స్ ను జిల్లాలో విరివిగా చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం పెనుగొండ రూరల్ పరిధిలోని రా0పురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ కింద చేపడుతున్న పలు పనులను జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ తో మరియు డ్వామా ఏపీ పీడితో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పశువుల నీటితొట్టెల నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు. పంచాయతీ గ్రామంలో నిర్మించిన మినీ గోకులాలను పరిశీలించి, లబ్దిదారులతో ముచ్చటించారు. గ్రామంలో నిర్మితమవుతున్న ఫారం పాండ్స్ ను తనిఖీ చేసిన ఆయన లబ్దిదారులకు యన్.టి.ఆర్. భరోసా పించన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సాగుభూమిని సారవంతం చేయడం లోనూ, ప్రతి ఏటా రైతులు బహుళ పంటల వైపు మళ్లేలా చేయడంలో ఫారం పాండ్స్ ఎంతగానో సహాయ పడతాయని పేర్కొన్నారు. వ్యవసాయ సాగులో నీటి కొరతను తీర్చి, పంటల దిగుబడిని పెంచడం, తద్వారా రైతుల ఆదాయాన్ని పెంపుదల చేయడం దీని లక్ష్యమని వివరించారు. ఈ పాండ్స్ వలన వర్షపు నీటిని సేకరించి నిల్వ చేసుకోవచ్చుని. నిల్వ చేసిన నీటిని వ్యవసాయానికి, పశువులకు అందించు కోవచ్చని గుర్తుచేశారు. అలాగే చేపల పెంపకం లాంటి వాటిని కూడా చేపట్టేందుకు ఈ ఫారం పాండ్లను వినియోగించుకోవచ్చని రైతులకు స్పష్టం చేసారు. ఇన్ని లాబాలు కలిగి రైతులకు మేలు చేసే ఫారం పాండ్లను విరివిగా చేపట్టేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు.

ఎంత మంది రైతులు వచ్చినావారందరూ ఉపయోగించుకునేలా పారం పాండ్స్ ను మంజూరు చేస్తామని హరి నారాయణ అన్నారు కార్యక్రమంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, పిడి నర్సయ్య, సెరికల్చర్ జీడి పద్మావతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పండుగ

**సాహో చంద్రన్న అంటూ దీవెనలు**

**పింఛన్లు పంపిణీ తోపాటు పశువుల తొట్టెల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**





**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్ 01 :** కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల సంబరాలు పల్లెల్లో అంబరాలంటాయి .మొన్న ఉగాది వేడుకలు ...నిన్న రంజాన్ పర్వదినం... నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంతో ప్రతి పల్లెలో ను పేద ప్రజల మోహాల్లో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొంది.మూడు రోజులు వరుస పండుగలతో జనం సంబరాల్లో మునిగి తడిసి ముద్దయ్యారు.ఏపీలోని జనం సాహూ చంద్రన్న అంటూ దీవెనలు అందిస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం యర్రవంక పల్లి లో నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో పశువుల తొట్టెల నిర్మాణ పనులకు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందుకు నడుస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి మోహాల్లో చిరునవ్వులు చిందించాలే ఉద్దేశ్యంతో పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రజల సంక్షేమం తో పాటు గ్రామాలభివృద్ధి కూడా జరుగుతోందన్నారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో అవినీతి తప్పితే అభివృద్ధి చేసింది లేదన్నారు. కనీసం గుంతలు పడిన రోడ్లకు తట్టెడు మట్టి వేసిన పాపనా పోలేదన్నారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో 4500 కోట్లతో 3వేల కిమి పైగా సిసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 35000 వేల గోకుల షెడ్డుల నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు మూగ జీవాల దప్పిక తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెల నిర్మాణం చేపట్టిందని ,ఇది ఎంతో బృహత్తరమైన కార్యక్రమం అని కొనియాడారు. వేసవిలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఉపాధి హామీ పథకాన్ని అవినీతిమయంగా మార్చారని పేర్కొన్నార ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల ఎంపీడీవో ఆజాద్ శ్రీనివాస్ రెడ్డి ఎపిఓ సూర్యనారాయణ , స్థానిక సర్పంచులు భారతి భాయి , ప్రభాకర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ శివశంకర్ టిడిపి సీనియర్ నాయకులు అన్నం లక్ష్మీనారాయణ , దొన్నికోట కేశవరెడ్డి ,ప్రసాద్ రెడ్డి , సలాం ఖాన్, మధు, వేణుగోపాల్, గడ్డం రమణారెడ్డి ,పవన్ , వెళ్ళమద్ది రమణ ,లక్ష్మన్న , బుట్టి నాగభూషణం, మణి, అరవింద్ ,రమణ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న పాలనలో ప్రజలకు భరోసా

**ప్రతి నెల ఒకటో తేదీన తలుపుతట్టి పింఛన్ ఇస్తున్నాం**

**త్వరలోనే అర్హులందరికీ కొత్త పింఛన్లు**

**పింఛన్ల పంపిణీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 1:** చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే రాష్ట్రంలో ప్రజలకు ఒక భరోసా వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ పింఛన్లు పంపిణీ చేస్తూ... వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ప్రతినెలా ఒకటో తేదీ ఇంటి వద్దకు పింఛన్ వస్తుందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజలు ఒక అభద్రతాభావంతో ఉండేవారని... ఇప్పుడే ప్రజలకు ఒక నమ్మకం, భరోసా వచ్చిందని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ తలుపుతట్టి పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అర్హులైన చాలామందికి పింఛన్లు తొలగించారని విమర్శలు చేశారు. ఎలాంటి వికలత్వం లేకున్నా చాలామంది పింఛన్లు తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి పింఛన్లు కచ్చితంగా తొలగిస్తామని.. అలాగే అర్హులైన అందరికీ త్వరలోనే పింఛన్లు వస్తాయని ఆమె స్పష్టం చేశారు.

## సమాజసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి-ఎమ్మెల్యే నల్లమిల్లి

**గ్రామ అభివృద్ధి ప్రదాతనారాయణ రెడ్డి దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే దంపతులు**




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 01:** సమాజ సేవ చేయాలనే కాంక్షతో గ్రామభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న ద్వారంపూడి నారాయణరెడ్డి అభినందనీయులని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు. శారదా సంగీత కళానికేతన్ ఆధ్వర్యంలో పొలమూరు లో ఉగాది సందర్భంగా ప్రముఖ వ్యాపారావేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి మాణిక్యం దంపతులకు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల చేతుల మీదుగా సన్మానించారు. తాను జన్మించిన గ్రామ అభివృద్ధి కి అన్ని విధాలా సహాయం అందిస్తూ, సామాజిక సేవ కార్యక్రమాలు ద్వారా నారాయణరెడ్డి ఎందరికో స్ఫూర్తి గా నిలుస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అయన కోరారు. ప్రముఖ సబ్ రిజిస్ట్రార్ తమలంపూడి సుబ్బారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యాపారవేత్తలు సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సేవ చేయాలనే తపన తో నారాయణ రెడ్డి చేస్తున్న కృషి స్ఫూర్తిదయాకమన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక, సమాజ సేవ రంగాల్లో నారాయణరెడ్డి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక కళావేదిక అధ్యక్షులు కర్రి అచ్యుత రామారెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ద్వారంపూడి ఈశ్వర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు సత్తి దేవానంద రెడ్డి(బాబా), పాలమూరు హై స్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ వాసంశెట్టి నాగేశ్వరరావు, పూర్వపు ఎంపీటీసీ కొవ్వూరి వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సత్తి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు నీలం నాగేశ్వరరావు పాల్గొన్నారు

## కొత్త పేట టీచర్స్ కాలనీ లో ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ల అందజేత

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 1:** ధర్మవరం కొత్త పేట టీచర్స్ కాలనీ 32 సచివాలయం పరిధిలో మంగళవారం ఎన్. టి. ఆర్. భరోసా పెన్షన్ లను వార్డులో లబ్దిదారులకు సచివాలయం సిబ్బంది అందజేశారు. వారిలో జి.ప్రేమ సాగర్ రెడ్డి, జి.అనిత, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి, నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయిని అన్నారు.



## మండలానికి సంబంధించి క్రొత్త గా మంజూరైన 35 వితంతుపెన్షన్లు అందచేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 01:** అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అనపర్తి మండలానికి సంబంధించి నూతనంగా మంజూరైన 35 మంది వితంతువులకు పెన్షన్లు అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వారాకుమారి, టిడిపి సీనియర్ నాయకులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, దత్తుడుశ్రీను, కర్రి వెంకటరామారెడ్డి, తెలుగు సిరిసపల్లి నాగేశ్వరరావు, ప్రకాష్, అనపర్తి మండల, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు..

**అంకుశం న్యూస్ ధర్మవరం: ఏప్రిల్ 1: .**




ధర్మవరం గవర్నమెంట్ హై స్కూల్ మైదానంలో ఈ నెల 6 నుంచి 9 వతేదీ జరగనున్న 15వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర ఛాంపియన్ షిప్ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నామని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, హాకీ శ్రీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్య ప్రకాష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. దివంగత వ్యాయామ ఉపాధ్యాయులు ఊకా అశ్వర్త నారాయణ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గతంలో అశ్వర్త నారాయణ శిక్షణలో చాలామంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగారన్నారు. ఈ టోర్నమెంట్ ను హాకీ ఆంధ్ర ప్రదేశ్ సౌజన్యంతో, హాకీ శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పోటీ లకు వివిధ జిల్లాల నుంచి 22 జట్లు పాల్గొంటాయన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారని వెల్లడించారు. క్రీడాకారులకు భోజన, వసతి, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## హార్టికల్చర్ రంగాన్ని సమగ్రంగా

# అభివృద్ధి చేయడమే ఎమ్.ఐ.డి.హెచ్. లక్ష్యం

- కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ వెల్లడి
- హార్టికల్చర్ రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతుపై ప్రశ్నించిన ఎంపి కేశినేని శివనాథ్

**అంకుశం ప్రతినిధి ఢిల్లీ : ఏప్రిల్ 1:** కంద్ర ప్రభుత్వం 2014–15 నుండి మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ (MIDH) అనే పథకాన్ని అమలు చేస్తోంది. దేశ వ్యాప్తంగా హార్టికల్చర్ రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ పథకం అమలు అవుతోంది. ఈ పథకం తో పాటు హార్టికల్చర్ రైతులకు మద్దతుగా వుండేందుకు మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (MIS), ధర తేడా భర్తీ చెల్లింపు (MIS-PDPS) వంటి పథకాలు ప్రోత్సహాలు అమలు చేస్తోందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ వెల్లడించారు.

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖను హార్టికల్చర్ రైతులకు కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశవ్యాప్తంగా అందిస్తున్న మద్దతు తెలియ - పర్చాలంటూ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు సోమవారం కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ లిఖిత పూర్వకంగా సమాధానం తెలిపారు. మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టికల్చర్ (MIDH) పథకాన్ని సమీక్షించడానికి నీతి ఆయోగ్ సహా అనేక స్వతంత్ర సంస్థల ద్వారా అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. ఇందువల్ల హార్టికల్చర్ రైతులు ఎదుర్కొంటున్న గిట్టుబాటు ధర, నిల్వ సౌకర్యాల లోపం, మార్కెటింగ్ సవాళ్లు, నీటి సరఫరా సమస్యలు ప్రధానంగా గుర్తించటం జరిగిందన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు పథకంలో పలు మార్పులు చేయటం జరిగిందని వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించేందుకు హార్టికల్చర్ ఎక్సలెన్స్ సెంటర్లు (CoEs) ఏర్పాటు, సమగ్ర మార్కెట్ ఆధారిత అభివృద్ధి కోసం హార్టికల్చర్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (HCDP), అధిక నాణ్యత గల వ్యాధి-రహిత మొక్కల సరఫరా కోసం.క్లీన్ ప్లాంట్ ప్రోగ్రాం (CPP), నాణ్యమైన మొక్కల పెంపకం ద్వారా ఉత్పాదకత పెంపు కోసం పోస్ట్-ఎంట్రీ క్వారంటైన్ (PEQ) సౌకర్యాల ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.



# అభివృద్ధిలో రాయదుర్గాన్ని అగ్రభాగాన నిలుపుతాం







- : ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

ఇళ్ల వద్దకెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాస్

- : సజావుగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం
- : ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉంది
- : వేసవికాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం ప్రతినిధి అనంతపురం, ఏప్రిల్ 01 :** గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి విప్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దేవాలయానికి చెందిన కళ్యాణమండపంలో ప్రజల నుంచి వారు ఆర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలు విప్, జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానం చేశారు.

- లిఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అభివృద్ధిలో రాయదుర్గం నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తాళ్లకెర గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్లు, ఇళ్లు, పెన్షన్లు కావాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గ్రామంలో ఒక కోటి 47 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైన్లను మంజూరు చేస్తామన్నారు. పీహెచ్సి భవనం, సబ్ సెంటర్ పునర్నిర్మాణం చేస్తామని, ఇల్లు, స్థలం లేని వారికి ఇల్లు, స్థలం అందించేలా చూస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో స్థలం, ఇల్లు లేని వారు ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారని,

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పేదల సేవలో ఉండాలని ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారన్నారు. గ్రామాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయొచ్చు, అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అనేది చూసుకొని ప్రభుత్వం నుంచి సహాయం చేసే ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో ఈరోజు ప్రభుత్వ విప్ తో కలిసి పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే సంబంధిత లబ్ధిదారుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం కావాలంటే చేయడం, సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా చేపట్టడం జరుగుతోందని, పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఏ గ్రామంలోగానీ, ఏ పట్టణంలోగానీ తాగునీటి సమస్య రాకుండా ప్రతిరోజు ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం జరుగుతోందని పేర్కొన్నారు.

- ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా పర్యటకశాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండ రూపురేఖలు మారుస్తా

మంత్రి సవిత హెచ్చరిక

అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు : మంత్రి సవిత

**అంకుశం న్యూస్ పెనుకొండ ఏప్రిల్ 1:** పెనుగొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రూపురేఖలు మార్చేస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు ఎక్కడ దాకున్నా బయటకు తీసుకొస్తామని, వారు దోచుకున్న ప్రతి రూపాయిని స్వాధీనం చేసుకుని, ప్రజలకిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తప్పు చేయనప్పుడు భయమెందుకని, తమ ప్రభుత్వం ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోదని తెలిపారు. జగనో టూరిస్ట్ అని, అప్పుడప్పుడు రాష్ట్రానికి వచ్చి వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు. పెనుకొండ పట్టణంలోని గడంగ్ వీధి, కుమ్మరిదొడ్డి కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను స్వయంగా మంత్రి సవిత పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా తనను కలిసి విలేకరులతో ఆమె మాట్లాడారు. మొన్న ఉగాది, నిన్న రంజాన్, ఈరోజు పెన్షన్ల పండగను రాష్ట్రంలో జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షలకు పైగా లబ్ధిదారులకు రూ. 2,717 కోట్లు అందజేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో 2.61 లక్షల మందికి రూ.117 కోట్లు, పెనుకొండ నియోజక వర్గంలో 41 వేల మందికి రూ.17 కోట్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉధృతంగా చేపడుతున్నారన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వితంతవులు, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల మేర పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.




**పెనుకొండ రూపరేఖలు మారుస్తున్నాం...**

అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే పెనుకొండ పట్టణం రూపు రేఖలు మార్చినట్లు మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం పెనుకొండ పట్టణంలోనే రూ.5 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డు పూర్తి చేశామని, త్వరలో కోనాపురం, ఇస్లాపురం రోడ్లను కూడా నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఇటీవలే పెనుకొండ ఆర్చ్ ని అభివృద్ధి చేశామని, త్వరలో పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. పట్టణంలో తాగునీటి కల్పనకు ఇప్పటికే పటిష్ట చర్యలు తీసుకున్నామని మంత్రి సవిత తెలిపారు. **పశువుల సంరక్షణకు పెద్దపీట**

ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల సంరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఇప్పటికే నియోజక వర్గ వ్యాప్తం గోకులం షెడ్లు నిర్మాణాలు ప్రారంభించామన్నారు. దీంతో పాటు పశువులకు నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి తాగునీటి తొట్టెలు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. స్వచ్ఛాంధ్రలో పెనుకొండ పట్టణాన్ని ప్రథమ స్థానంలో నిలుపుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీలో కూటమి నాయకులతో పాటు మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం

ఎన్టీఆర్ భరోసా పింఛన్ లతో పేదల బ్రతుకులకు ఆసరా




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 01:** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీతో కూటమి ప్రభుత్వం పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. మంగళవారం ఆయన ఇంటింటికి పింఛన్ల కంపెనీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. చప్పిడివారి సావరం గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, అర్హులందరికీ కూటమి ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు. ఈ ఏప్రిల్ మాసం నుంచి దివ్యాంగ విద్యార్థులకు నేరుగా వారి ఖాతాలకే పింఛను సొమ్ము అందేలా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ పద్ధతిలో చర్యలు తీసుకున్నారని అన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కూడా వారి పింఛన్ వెంటనే అందేలా కృషి జరుగుతుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రతినెల 1వ తేదీన ఇంటింటికి పించను పంపిణీ సక్రమంగా సాగుతుందని ఈ సందర్భంగా సత్యం తెలిపారు. అర్హులందరికీ ప్రాధాన్యత క్రమంలో పింఛన్లు మంజూరు చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ........



**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 1:** ఎన్. టి. ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ధర్మవరం నియోజకవర్గంలో సజావుగా ప్రతి సచివాలయం పరిధిలోఉదయం నుండే వారి వారి ఇళ్ల వద్దనే అందరికీ అందజేయడం జరిగిందని టీడీపీ హిందూపురం పార్లమెంట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ హేమలత భాయ్ మంగళవారం తెలియజేశారు.

## గ్రామ దేవతదొర్లమ్మ అమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 01:** అనపర్తి మండలం పిరారామ చంద్రపురంలో శ్రీ దొర్లమ్మ అమ్మ వారి తీర్థ మహొత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల బిజెపి అధ్యక్షుడు కర్రి బుల్లిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు తాతారెడ్డి, అనపర్తి మండల, పీరారామచంద్రపురం గ్రామ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి.ఆర్.సి పురం గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ దోర్లమ్మ తల్లి తీర్థ మహొత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 01:** అనపర్తి మండలం పీరా రామచంద్రపురం గ్రామం నందు శ్రీ శ్రీ శ్రీ దోర్లమ్మ తల్లి కమిటీ తీర్థ మహొత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ మహొత్సవంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొని కోలాటబృందాన్ని అభినందించారు. ఈ మహొత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని, అనపర్తి వ్యవసాయ, మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డిని కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోనాల వెంకట సాయి రామారెడ్డి , తమలంపూడి సత్యనారాయణ రెడ్డి, తమలంపూడి రాజేందర్ రెడ్డి, తాడి సుధాకర్ రెడ్డి,తాడి సీతారామరెడ్డి,చిర్ల బసిరెడ్డి, చిర్ల సత్యనారాయణ రెడ్డి (అన్నారం),నల్లమిల్లి చిన్న వెంకటరెడ్డి(వెంకన్న), కోనాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి,కర్రి గోవిందరెడ్డి , నల్లమిల్లి ఈశ్వర్ రెడ్డి,నల్లమిల్లి వెంకటరెడ్డి(వెంకన్న),పడాల శ్రీనివాసరెడ్డి, పడాల దొరారెడ్డి , పడాల మాచర్రెడ్డి , నల్లమిల్లి రామారెడ్డి (డాక్టర్ రామా రెడ్డి),తమలంపూడి రామ సత్యనారాయణరెడ్డి(బన్నీ), గొలుగూరి శ్రీనివాసరెడ్డి, తేతల శివరామకృష్ణారెడ్డి , పులపకుర్తి గంగరాజు తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణమే హంద్రీనీవా కాలువ గండిని పూడ్చండి

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం



**అంకుశం న్యూస్ పెనుకొండ ఏప్రిల్ 1:** సోమందేపల్లిలో హంద్రీనీవా సుజల స్రవంతి కాలువకు పడిన గండిని తక్షణమే పూడ్చాలని జిల్లా కలెక్టర్ గారికి నీటిపారుదల శాఖాధికారులను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత ఆదేశించారు. ఉదయం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ తెగిపోయింది . విషయం తెలుసుకున్న మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ గారితో హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. తక్షణమే కాలువ గండి పూడ్చి రైతుల పంట పొలాల్లోకి నీరు పోకుండా అడ్డుకోవాలని పంట నష్టం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించిన మంత్రి సవితమ్మ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు